నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 3 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 3, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12




చేగుంటలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తన్నీరు హరీశ్‌రావు

- ఉదయం 11 నుంచి 3గంటల వరకు అవకాశం
- నామినేషన్ల దాఖలుకు ఈ నెల 10 చివరి రోజు
- సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్‌లో ఏర్పాట్లు
- రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ
- జిల్లాలో 9,37,585 మంది ఓటర్లు
- 1151 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు



సిద్దిపేటలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయం

# నామినేషన్లకు వేళాయె..

మధ్య పేజీల్లో..

## నేటినుంచి శాసనసభ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ

శాసనసభ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటినుంచి ప్రారంభం కానున్నది. ఇందుకోసం ఎన్నికల రిటర్నింగ్ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రాల్లోని రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల్లోపు నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్లు దాఖలు చేయడానికి చివరి తేదీ ఈనెల 10 కాగా, స్క్రూటినీ 13న, నామినేషన్ల ఉపసంహరణ ఈనెల 15, పోలింగ్ 30న జరగనున్నది. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడుతాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారుల సమక్షంలోనే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది. ఆర్వో కార్యాలయాల వద్ద వంద మీటర్ల దూరంలో బారికేడ్లు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేశారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మొత్తం 1151 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. మొత్తం 9,37,585 మంది ఓటర్లు ఉన్నారు. – సిద్దిపేట, నవంబర్ 2(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

### నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేశాం

- జిల్లాలో నాలుగు చోట్ల నామినేషన్ కేంద్రాలు
- పక్కాగా ఎన్నికల నియమావళి అమలు
- ఇప్పటి వరకు 1.72 కోట్ల నగదు పట్టివేత
- 12 వేల లీటర్ల మద్యం, 300 కిలోల గంజాయి స్వాధీనం
- ఫిర్యాదులు 1950 టోల్‌ఫ్రీ నెంబర్‌కు చేయాలి
- సీ విజిల్ యాప్‌లోనూ ఫిర్యాదు చేయవచ్చు..
- ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కల్పిస్తున్నాం..
- ఓటర్లు ప్రలోభాలకు గురికావద్దు..
- 'నమస్తే తెలంగాణ ప్రతినిధి'తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



8

# అన్ని సర్వేలు బీఆర్ఎస్ వైపే..

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో కార్యకర్తలు పనిచేయాలి

మధ్య పేజీల్లో..

- మూడోసారి కూడా ముఖ్యమంత్రి కేసీఆర్
- ప్రతి ఇంటి మీద గులాబీ జెండా ఎగరాలి
- బీజేపీ డకౌట్.. కాంగ్రెస్ రన్ ఔట్
- కాంగ్రెస్ చెప్పే ఐదు గంటల కరెంటితో ఎవుసం సాగుతుందా?
- దయాగుణం ఉన్న ప్రభాకరన్నకు అండగా ఉండాలి
- కేసీఆర్ రైతుబంధు ఇచ్చిన దేవుడు
- సిద్దిపేటతో పాటు దుబ్బాకకు అర్ధరాత్రి అయినా అండగా ఉంటా
- చేగుంటలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ఎన్నికల్లో కార్యకర్తలు పనిచేసి దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండి, భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. గురువారం చేగుంట మండలంలోని వడియారం ఎస్ఎల్‌వీఎన్ గార్డెన్‌లో దుబ్బాక నియోజక వర్గ ముఖ్య కార్యకర్తలు, బూత్ కమిటీ అధ్యక్షులు, ఓటర్ల ఇన్‌చార్జిలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చీమకు కూడా హానిచేయని ప్రభాకర్‌రెడ్డి కత్తి పోటుకు గురికావడం బాధాకరమన్నారు. ఆపదలో ఉన్న ప్రభాకర్‌రెడ్డికి అండగా ఉండి మీరే ఆయనలాగా పనిచేయాలన్నారు. – చేగుంట, నవంబర్ 2:



చేగుంట మండల కేంద్రంలో పార్టీ సమావేశానికి హాజరైన బీఆర్ఎస్ కార్యకర్తలు

# యువతకు ఉపాధి కల్పిస్తాం

## జనగామకు ఇండస్ట్రియల్ కారిడార్ తెస్తా

- అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి
- కాంగ్రెస్, బీజేపీ నేతల మాయమాటలు నమ్మొద్దు
- జనగామ రూరల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- ఊరూరా ఘన స్వాగతం పలికిన ప్రజలు, పార్టీ శ్రేణులు

7



జనగామ రూరల్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు



భీమదేవరపల్లి మండలంలో ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్

7

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దు
- మరోసారి ఆశీర్వదించండి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్
- భీమదేవరపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం